Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విజయనగరం, పార్వతీపురం,
శ్రీకాకుళం, పాలకొండ
పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 7 విశాఖపట్నం, 5 అక్టోబరు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు



తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మంచిదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఇందులో ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండాలని సూచించారు.

ఇక అత్యున్నత న్యాయస్థానం తీర్పును సీఎం చంద్రబాబు స్వాగతించారు. సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తునకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## 'స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ఆధ్యాత్మికత్వం అండదండలు'

**విజయవాడ, (పీఐబీ):** 'స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ఆధ్యాత్మికత్వం అండదండలు' ఇతివృత్తంతో నిర్వహించిన ప్రపంచ స్థాయి శిఖరాగ్ర సమావేశంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ప్రజాపతి బ్రహ్మ కుమారీల ఈశ్వరీయ విశ్వ విద్యాలయం రాజస్థాన్ లోని మౌంట్ ఆబూ లో శుక్రవారం ఏర్పాటు చేసింది.





ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ఆధ్యాత్మికత్వం అంటే ధర్మపరంగా నడచుకోవడమో లేదా ప్రాపంచిక కార్యకలాపాలను వదలి పెట్టేయడమో కాదన్నారు. ఆధ్యాత్మికత్వం అంటే మన లోపల ఉన్న శక్తిని గుర్తించడం, మన నడవడికలో, మన ఆలోచనలలో పవిత్రత్వానికి ప్రాధాన్యాన్ని ఇవ్వడం అని అర్థం అని ఆమె అన్నారు. భావాలలో స్వచ్ఛత తో పాటు మనం చేసే పనులలో నిష్కల్మషత్వం.. వీటి సాయంతో జీవనంలో మనం వేసే ప్రతి అడుగులోనూ పట్టు తప్పిపోకుండా నడుస్తూ, మనస్సులో నెమ్మదిగా ఉంటూ మనుగడను సాగించాలని ఆమె అన్నారు. స్వచ్ఛమైనటువంటి, ఆరోగ్య వంతమైనటువంటి సమాజాన్ని నిర్మించడానికి కూడా ఇది అవసరమే అని రాష్ట్రపతి అన్నారు.

శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా స్వచ్ఛతను (మిగతా 2లో)

## జిల్లాలో రూ.63,266.10 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక కేజీహెచ్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం సాయంత్రం కేజీహెచ్ కు వెళ్లిన ఆయన ముందుగా వన్ స్టాప్ సెంటర్ను సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఉద్యోగుల విధి నిర్వహణ, సిబ్బంది జీతభత్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నపిల్లల వార్డును సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. ఆధునికీకరణ, ఇతర పనుల గురించి కేజీహెచ్ సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో మాట్లాడారు. ఇటీవల కేంద్ర కారాగారం సందర్శనలో ఖైదీలకు కేటాయించిన బెడ్లు సరిపోవటం లేదని అక్కడి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో ఆ విషయమై కేజీహెచ్ అధికారులను ఆరా తీశారు. రాజేంద్రప్రసాద్ వార్డులో ఇప్పుడున్న బెడ్ల సంఖ్యను పెంచాలని, ఖైదీలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ వార్డుల్లో తిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. వైద్య సేవల విస్తరణ, (మిగతా 2లో)

## జివిఎంసి స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో జివిఎంసి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 124 అంశాలతో పాటు 19 టేబుల్ అజెండా అంశాలతో కలిపి మొత్తం 143 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 12 అంశాలు వాయిదా వేయగా 93వ అంశం అనకాపల్లి మార్కెట్లకు సంబంధించి ఒక అంశాన్ని తిరస్కరించారని, 118 అంశం సింగిల్ యూజ్ ప్లాస్టిక్



తనిఖీల బృందం సభ్యుల యొక్క జీతాలను ఆమోదిస్తూ ఇకపై తనిఖీ బృందాల సర్వీసులను నిలుపుదల చేస్తున్నట్లు సభ్యులు తీర్మానించారని ఆమె తెలిపారు.ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన సుమారు రూ.31.56 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సుమారు రూ.55.22 లక్షల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో జివిఎంసి (మిగతా 2లో)

## జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ పై అధికారులతో, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కల్లెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకారంతో తయారుచేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ తయారు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రాన్ని రాబోయే 25





సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని . స్వర్ణాంధ్ర 2047 విజన్ లో ప్రజల యొక్క సూచనలు సలహాలు తీసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రజలందరూ స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేసి సూచనలు సలహాలు పొందుపరచాలని ఆమె సూచించారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించడం జరిగిందనీ తెలియజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 50వేల మంది ప్రజలు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పొందుపరిచారని తెలియజేసారు. అనంతరావు జిల్లా ప్రణాళికా అధికారి రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రంగాలలో జిల్లా ప్రగతిని, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను వివరించారు.

**స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి**

ఈ కార్యక్రమంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వీలవుతుంది అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్త ముందుకు వస్తున్నారని ఆమె అన్నారు. అనకాపల్లి జిలలో అభివృద్ధికి (మిగతా 2లో)

## గ్రీన్ బెల్ట్ లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి


**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేషనల్ హైవేపై ఉన్న గ్రీన్ బెల్ట్ లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 52 వార్డు పరిధిలోని మద్రిపాలెం గ్రీన్ బెల్ట్, ఆర్ అండ్ బి శివ శివాని స్కూల్ ఏరియా, కరాస, ఎన్.ఎ.డి జంక్షన్ తదితర ప్రాంతాలలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు.



ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సభ్యులు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, నేషనల్ హైవే లో గల మద్రిపాలెం గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నివాసితులు విన్నపం మేరకు ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా (మిగతా 2లో)

## రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి : శరద్ పవార్

**ముంబయి:** మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరుచేసే సమయంలో ఇతరవర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం(వివిధ వర్గాలకు కోటా) ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్‌పవార్ అన్నారు.



ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి(ఎంవీఏ) నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు.

ప్రస్తుతం మహారాష్ట్రలో భాజపా, శివసేన(శిందే), ఎన్‌సీపీ(అజిత్ పవార్)లతో కూడిన మహాయుతి అధికారంలో ఉంది. ఎంవీఎం భాగస్వామ్య పార్టీలైన ఎన్సీపీ, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), కాంగ్రెస్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసి.. రాష్ట్రంలోని 48 స్థానాలకు గాను 30 స్థానాలు గెలుచుకున్నాయి. కాగా నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. విపక్షాలు చాలాసార్లు తనకు ప్రధానమంత్రి కుర్చీని ఆఫర్ చేశాయని నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను పవార్ కొట్టిపడేశారు. తాము అలాంటి ఆఫర్లేమీ చేయలేదని.. పార్టీలో అవసరమైనంతమంది ఎమ్మెల్యేలే లేనప్పుడు అలాంటి ఆఫర్ ఎలా చేస్తామని ప్రశ్నించారు.

అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడతామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) అందించే 10% కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలుచేస్తామని తెలిపింది.



## (మొదటి పేజీ తరువాయిలు)

**'స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ఆధ్యాత్మికత్వం అండదండలు'**

కలిగివుంటే ఆరోగ్య ప్రదమైన జీవనాన్ని గడవగలుగుతాం అని రాష్ట్రపతి అన్నారు. మనం బాహ్య స్వచ్ఛత పైనే దృష్టిని కేంద్రీకరించకూడదని, మానసికంగా, ఆధ్యాత్మికత్వం పరంగా కూడా నిర్మలత్వంతో నడుచుకోవాలి అని ఆమె అన్నారు. మన మనస్తత్వం పరిశుభ్రంగా ఉందా లేదా అన్నదానిపైనే మనం ఎంతగా స్వస్థంగా ఉండగలం అన్నది ఆధారపడి ఉంటుందన్నారు. మనం ఏమి ఆలోచిస్తామన్న దానిని బట్టే మన ప్రవర్తన, మనం ఆడే మాటలు ఉంటాయిబీ ఈ కారణంగా మన ఆలోచనలు సరి అయినవిగా ఉన్నాయంటే అప్పుడు మనం మానసికంగాను, భావోద్వేగాల పరంగాను ఆరోగ్యంగా ఉంటాం. ఇతరులను గురించి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకొనే ముందు మనం మన అంతరంగంలోకి తొంగి చూసుకోవాలి. ఎవరికో ఎదురైన స్థితి మనకు ఎదురైతే అని తలపోసినప్పుడు, మనం సరి అయినటువంటి అభిప్రాయాన్ని ఏర్పరచుకొనే స్థితిలో ఉండగలం అని ఆమె అన్నారు.

ఆధ్యాత్మికత అనేది వ్యక్తిగత ఎదుగుదలకు తోడ్పడే ఒక సాధనం మాత్రమే కాదని, అది సంఘంలో ఒక సానుకూల మార్పును తీసుకు వచ్చే మార్గం అని రాష్ట్రపతి అన్నారు. మనం మన అంతరంగంలోని పరిశుద్ధతను గుర్తించినప్పుడే ఆరోగ్యకరమైన, శాంతియుక్తమైన సమాజాన్ని ఆవిష్కరించడానికి తోడ్పడగలం అని ఆమె అన్నారు. సమాజానికి సంబంధించిన, భూమికి సంబంధించిన అనేక అంశాలకు.. ఉదాహరణకు కు సుస్థిరాభివృద్ధి, పర్యావరణ సంరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలకు.. బలాన్ని ఆధ్యాత్మికత్వం అందిస్తుందని రాష్ట్రపతి అన్నారు.

రకరకాల వస్తువుల ను సొంతం చేసుకొని, వాటి పట్ల ప్రీతిని కలిగివుండడం అనేది మనకు క్షణికమైన భౌతిక, మానసిక సంతోషాన్ని కలిగిస్తుంది, దీనినే నిజమైన ఆనందం అని మనం అనుకొని, దీనితో పెనవేసుకుపోతాం అని రాష్ట్రపతి అన్నారు. ఈ బంధం మనలో అసంతృప్తిని, దుఃఖాన్ని జనింపచేస్తుంది. మరో పక్క, ఆధ్యాత్మికత మన గురించి మనం తెలుసుకొనే, మన అంతరంగాన్ని మనం గుర్తెరిగే అవకాశాలను ప్రసాదిస్తుంది అని రాష్ట్రపతి అన్నారు

వర్తమాన ప్రపంచంలో శాంతికి, ఏకత్వానికి ప్రాముఖ్యం మరింత పెరిగిపోయింది అని రాష్ట్రపతి అన్నారు. మనం శాంతిగా ఉంటేనే ఇతరుల పట్ల సానుభూతిని, ప్రేమను చాటగలుగుతాం. యోగా చెప్పే విషయాలు, బ్రహ్మకుమారీల వంటి ఆధ్యాత్మిక సంస్థలు మనం మన మనస్సులో శాంతిని ఏర్పరచుకొనేందుకు తోడ్పడుతాయి. ఈ శాంతి ఒక్క మన లోపల సానుకూల పరివర్తనను తేవడమే కాకుండా పూర్తి సమాజంలో సైతం సానుకూల పరివర్తనను కొనితేగలదని రాష్ట్రపతి అన్నారు.

**జిల్లాలో రూ.63,266.10 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక**

వసతుల కల్పన, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కేజీహెచ్ వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు.

పర్యటనలో ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఐసీడీఎస్ పీడీ జయదేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, ఇతర అధికారులు, కేజీహెచ్ వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

### జివిఎంసి స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

కార్యదర్శి ఎం.వి.డి. ఫణి రామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవ రెడ్డి, జోనల్ కమిషనర్లు కే.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు దిలీప్, రత్నాకర్ రెడ్డి, రమణమూర్తి, సుధాకర్, అప్పారావు, సహాయక వైద్యాధికారులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక

ఎక్కువ అవకాశమున్న పరిశ్రమలు, పర్యాటకం, వ్యవసాయం రంగాలు పై లోతుగా ఆలోచించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆమె అధికారులు సూచించారు. ఎంతోమంది విలువైన సూచనలు చేశారని ,విజన్ ప్రణాళిక ఇప్పటి నుండి మొదలు పెడితేనే రాబోయే 22 ఏళ్ళలో లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ ను ప్రజలు భాగస్వామ్యంతో తయారు చేయాలని ఆమె సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను వైద్య సౌకర్యాలను అందించే విధంగా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఇది మనకు వచ్చిన మంచి అవకాశమని దానిని సద్వినియాగం చేసుకుంటూ భావితరాలకు ఉపయోగపడే విదంగా మనసుపెట్టి ప్రణాళిక తయారీలో భాగస్వాములు కావాలని అధికారులకు సూచించారు.

సమీక్షా సమావేశ అనతరం జరిగిన పత్రికా సమావేశంలో స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారీలో తీసుకున్న చర్యలను, నిర్ణయించిన లక్ష్యాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి దయానిధి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ బెల్ట్ లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వాకింగ్ ట్రాక్, బుద్ధ విగ్రహం ఏర్పాటు, ఆకర్షణీయమైన విద్యుత్తు వెలుగులు, పచ్చదనం మొదలైనవి ఏర్పాటుకు అంచనాల తయారు చేయాలని ఇంజినీర్ అధికారులను ఆదేశించామన్నారు. హైవేలో కాలువలు చాలావరకు వ్యర్థాలతో నిండి ఉన్నాయని, కాలువలు పై ఉన్న మూతలను తొలగించి కాలువలు లోని మురుగు సాఫీగా పోయే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు సంభవించినప్పుడు వర్షపు నీరు పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచి ఉంటుందని స్థానికులు తెలపగా వర్షపు నీరు నిలువలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి, శివ శివాని స్కూల్ ప్రాంతం కొండవాలుకు సమీపం లో వున్నందున ఆ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, కరాస ప్రాంతంలో ఉన్న హిందూ, ముస్లిం క్రిస్టియన్ ల శ్మశాన వాటికలను అభివృద్ధి పరిచేందుకు అంచనాల తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రీన్ బెల్ట్ లలో, రోడ్ల సెంటర్ మీడియన్లలో మొక్కలను ఆకర్షణీయంగా, నిత్యం పచ్చదనంతో నిండి ఉండేలా తీర్చిదిద్దాలని డిడిహెచ్ ఎం.దామోదరరావు ను కమీషనరు ఆదేశించారు. ఎస్.ఎ.డి జంక్షన్ సమీపం లో పారిశుద్య పనులను పరిశీలించి, అన్నీ ప్రాంతాలలో నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాదికారిని డాక్టర్ నరేష్ కుమార్ కు కమీషనరు ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీర్ సంపత్ కుమార్, కార్యనిర్వహక ఇంజినీర్లు మత్స్య రాజు, తారా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.63,266.10 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పారిశ్రామిక రంగ ఔత్సాహికులు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ.63,266.10 కోట్లతో రూపొందించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో వివిధ రంగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ విడుదల చేశారు. అందులో ప్రాధాన్యత రంగాలకు రూ.23,090 కోట్లు కేటాయించగా, ఇతర రంగాలకు రూ.40,176.59 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగానికి రూ.7,108 కోట్లతో పెద్దపీట వేశారు. విద్యాపరమైన అవసరాలకు రూ.294 కోట్లు, గృహ నిర్మాణ అవసరాలకు రూ.1,355 కోట్లు కేటాయించారు. జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ రం గాలు, ఎం.ఎస్.ఎం.ఈ., విద్యా రు ణాలు, గృహ రుణాలు, స్వయం సహాయ సంఘాలు మొదలైన వా టికి అధిక ప్రాధాన్యత కల్పించారు.

ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో బ్యాంకుల ప్రతినిధులు, అధికారులతో కలిసి రుణ ప్రణాళికను విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలకు ఫైనాన్సింగ్‌తో పాటు, జిల్లా స్థూల విలువ జోడింపులో రెండంకెల వృద్ధిని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయ త్నాలకు ఈ ప్రణాళిక దోహదపడు తుందని పేర్కొన్నారు.

**లక్ష్యాలకు అనుగుణంగా అందరూ పని చేయాలి**

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకుల ప్రతినిధు లు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో భాగంగా వివిధ అంశాలపై సుదీర్ఘం గా చర్చించిన ఆయన పలు మార్గ దర్శకాలు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రోత్సహించేలా, రైతులకు అం డగా నిలిచేలా రుణ మంజూరు ప్రక్రి య ఉండాలని సూచించారు. ప్రభు త్వ సంస్థల నుంచి సాధారణ పౌరుల నుంచి రుణాల నిమిత్తం వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత కాలంలో సాయం అందించాలని చెప్పారు.

ఎం.ఎస్.ఎం.ఈ., విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రుణాలు విడుదల చేయాలని సూచించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు వాటికి బ్యాంకుల నుంచి అందుతున్న రుణ సాయం గురించి ఆరా తీసిన కలెక్టర్ అందరికీ ప్రయోజనాలు కలిగేలా బ్యాంకులు సహకారం అందించాలని, రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అమలు చేయాలని హితవు పలికారు.

సమావేశంలో ఎల్.డి.ఎం. ఎం. శ్రీనివాసు, రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి పి. పూర్ణిమ, నాబార్డు డీడీఎం జి.ఆర్. సమంత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, డీఆర్డీఏ పీడీ లక్ష్మీకాంత్ ఇతర జిల్లా స్థాయి అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు మహారాష్ట్రలో ప్రధానమంత్రి పర్యటన

**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శనివారం (అక్టోబర్ 5న) మహారాష్ట్రలో పర్యటిస్తారు. ఉదయం 11.15 గంటలకు వాసిమ్ చేరుకుని పోహరాదేవి జగదాంబ మాత ఆలయంలో దర్శనం చేసుకుంటారు. వాసిమ్ లోని సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామ్ రావ్ మహారాజ్ సమాధుల వద్ద నివాళులు అర్పిస్తారు. ఆ తర్వాత ఉదయం 11.30 గంటలకు బంజారా సమాజం గొప్ప వారసత్వాన్ని చాటిచెప్పే బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు వ్యవసాయ, పశుసంవర్థక రంగానికి సంబంధించిన సుమారు రూ.23,300 కోట్ల విలువైన పలు కార్యక్రమాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు థానేలో రూ.32,800 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు బీకేసీ మెట్రో స్టేషన్ నుంచి ముంబైలోని ఆరే జేవీఎల్ఆర్ వరకు నడిచే మెట్రో రైలును జెండా ఊపి ప్రారంభిస్తారు. బీకేసీ, శాంతాక్రజ్ స్టేషన్ల మధ్య మెట్రోలో శ్రీ మోదీ ప్రయాణం చేయనున్నారు.

**వాసిమ్ లో ప్రధాని కార్యక్రమాలు**

రైతుల సాధికారత పట్ల తమ నిబద్ధతకు అనుగుణంగా, సుమారు రూ.20,000 కోట్ల విలువైన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 18వ విడత నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు ప్రధాన మంత్రి విడుదల చేయనున్నారు. 18వ విడత విడుదలతో పీఎం కిసాన్ కింద రైతులకు విడుదలయ్యే మొత్తం నిధులు రూ.3.45 లక్షల కోట్లు కానున్నాయి. అలాగే, నమో షెట్కారీ మహాసన్మాన్ నిధి యోజన ఐదో విడత నిధులు సుమారు రూ.2,000 కోట్లను కూడా ప్రధాని విడుదల చేస్తారు.

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ - ఏఐఎఫ్) కింద రూ.1,920 కోట్లకు పైగా విలువైన 7,500 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేసారు. ఈ భారీ ప్రాజెక్టులలో కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు, గోదాములు, సార్టింగ్ అండ్ గ్రేడింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, కోత అనంతర నిర్వహణ ప్రాజెక్టులు ఉన్నాయి. సుమారు రూ.1,300 కోట్ల టర్నోవర్ కలిగిన 9,200 వ్యవసాయ ఉత్పత్తిదారుల (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ - ఎఫ్ పీఓ) సంఘాలను కూడా ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు.

పశువుల కోసం యూనిఫైడ్ జెనోమిక్ చిప్ ను, స్వదేశీ సెక్స్ సార్టెడ్ వీర్య సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. రైతులకు చౌక ధరలో సెక్స్ సార్టెడ్ వీర్యం లభ్యతను పెంచడం, ఒక్కో డోసు ధరను సుమారు రూ.200 వరకు తగ్గించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జెనోటైపింగ్ సేవలతో పాటు యూనిఫైడ్ జెనోమిక్ చిప్, స్వదేశీ పశువుల కోసం గౌచిప్, గేదెల కోసం మాహిష్ చిప్ ను అభివృద్ధి చేశారు. జీనోమిక్ ఎంపిక ద్వారా చిన్న వయసులోనే నాణ్యమైన ఎద్దులను గుర్తించవచ్చు.

ముఖ్యమంత్రి సౌర్ కృషి వాహిని యోజన - 2.0 కింద మహారాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 మెగావాట్ల సామర్థ్యం గల ఐదు సోలార్ పార్కులను ప్రధాన మంత్రి అంకితం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్ యోజన లబ్దిదారులను ప్రధానమంత్రి సన్మానించనున్నారు.

**థానేలో ప్రధాని కార్యక్రమాలు**

ఈ ప్రాంతంలో పట్టణ రవాణా సదుపాయాలను పెంపొందించే ప్రధాన చర్యగా, ప్రధాన మంత్రి కీలకమైన మెట్రో రోడ్డు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేస్తారు. సుమారు రూ.14,120 కోట్ల విలువైన ముంబై మెట్రో లైన్ - 3లో బీకేసీ నుంచి ఆరే జేవీఎల్ఆర్ విభాగాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. ఈ విభాగంలో 10 స్టేషన్లు ఉంటాయి, వీటిలో 9 స్టేషన్లు భూగర్భంలో ఉంటాయి. ముంబై మెట్రో లైన్ - 3 ఒక కీలకమైన ప్రజా రవాణా ప్రాజెక్టు, ఇది ముంబై నగరం- శివారు ప్రాంతాల మధ్య ప్రయాణాన్ని మెరుగుపరుస్తుంది. పూర్తిస్థాయిలో పనిచేసే లైన్-3 ద్వారా రోజుకు 12 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

సుమారు రూ.12,200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న థానే ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ప్రాజెక్టు మొత్తం పొడవు 29 కిలోమీటర్లు కాగా, 20 ఎలివేటెడ్, 2 భూగర్భ స్టేషన్లు ఉంటాయి. మహారాష్ట్రలో ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా ఉన్న థానేలో పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికి ఈ ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ఒక కీలక చొరవ.

చడ్డానగర్ నుంచి థానేలోని ఆనంద్ నగర్ వరకు సుమారు రూ.3,310 కోట్ల విలువైన ఎలివేటెడ్ ఈస్టర్న్ ఫ్రీవే ఎక్స్‌టెన్షన్ కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు దక్షిణ ముంబై నుండి థానేకు నిరంతరాయ అనుసంధానాన్ని (కనెక్టివిటీ) అందిస్తుంది.

అలాగే, సుమారు రూ.2,550 కోట్ల విలువైన నవీ ముంబై ఎయిర్ పోర్ట్ ఇన్ఫ్లుయెన్స్ నోటిఫైడ్ ఏరియా (నైనా) ఫేజ్-1 ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాన రహదారులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు, ఇంటిగ్రేటెడ్ యుటిలిటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో భాగం.

దాదాపు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించనున్న థానే మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. థానే మునిసిపల్ కార్పొరేషన్ ఎత్తైన పరిపాలనా భవనం చాలా మునిసిపల్ కార్యాలయాలతో ఒకే కేంద్రీకృత భవనంగా థానే పౌరులకు ప్రయోజనాలను అందిస్తుంది.

### గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన కామాక్షి అమ్మ వారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానికనిదానందొడ్డిలో వెంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహెూత్సవాలు శుక్రవారం. రెండవ రోజు అమ్మవారి గాయత్రి దేవిగా అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు, ఆలే మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను , సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, వెదురుపతి బాబి,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కన్యకా పరమేశ్వరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహెూత్సవం శుక్రవారం రెండవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ మండపంలో బేడసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు, శ్రీ సరస్వతి దేవి పూజ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు, స్కేలు పరీక్ష అట్ట పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 05 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. తదియ తె. 04.32 |
| నక్షత్రం | : స్వాతి సా. 07.53 |
| వర్జ్యం | : రా. 01.58 ల 03.42 |

### మూడో రోజు- గాయత్రీదేవి



**శ్లోకం: ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖై స్త్రీక్షణైః యుక్తామిందుని బద్ధరత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్, గాయత్రీం వరదాభయాంకుశ కశాశ్శుభ్రం కపాలం గదాం శంఖంచక్ర మధారవింద యుగళం హస్తైర్వహంతీ భజే.**

వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రీ మంత్రం. మూడో రోజు ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో.. శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. గాయత్రీ ఉపాసనతో మంత్రసిద్ధి, బ్రహ్మ జ్ఞానం కలుగుతాయి. గాయత్రీ మంత్ర జపంతో చతుర్వేద పారాయణ ఫలితం లభిస్తుంది. 'ఓం భూర్భువస్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్' అనే మంత్రాన్ని జపిస్తూ అమ్మను ధ్యానించాలి.

**సౌత్ సెంట్రల్ రైల్వే జీ.ఎం. అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఎంపీల సమావేశంలో పాల్గొన్న సిఎం రమేష్**



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో సౌత్ సెంట్రల్ రైల్వే జీ.ఎం. అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఎంపీల సమావేశంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లాలో పూర్తి చేయాల్సిన రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే అండర్ బ్రిడ్జ్ లు, ఆర్.ఓ.బి లు, కొత్త రైల్వే లైన్లు, కొత్త రైళ్లు, మరియు రైళ్ల నిలుపుదలకి సంబందించిన వివిధ అంశాలను ప్రస్తావించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

### నాటికల ప్రదర్శనలను ప్రారంభించిన రాంకీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ గౌరీ సేవా సంఘం, మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో జరుగుతున్న కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటకోత్సవాలను రెండో రోజు ప్రదర్శనలను స్థానిక జనసేన పార్టీ ఇంచార్జ్ భిమరశెట్టి రాంకీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పీవి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరిశెట్టి వరాహ,కమిటీ నాటికిల పోటీల శాశ్వత విరాళ దాత కర్రీ సన్యాసినాయుడు, కొణతాల మురళీకృష్ణ, బుద్ధ రమణాజీ కేఎం నాయుడు, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మల్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన ఈ గౌరీ పంచాయతన దేవాలయ కమిటీ సభ్యులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శుక్రవారం శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారు భక్తులకు సరస్వతి దేవిగా చిన్నారులకు సాముహిక సరస్వతి దేవి పూజ సందర్భంగా పుస్తకాలు పంపిణీ చేశారు.నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. రెండవ రోజు అమ్మవారిని గా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, అళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# జీవీఎంసీ క్రికెట్ జట్టు ఘన విజయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో గల జింక్ మైదానం లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు ఘనవిజయం సాధించిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ తెలిపారు. జింక్ మైదానంలో శుక్రవారం జరిగిన వీడిసిఏ ఇన్స్టిట్యూ షన్ ఫుల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీ ఎంసీ క్రికెట్ జట్టు 40 పరుగులు తేడాతో ఐసిఏ జట్టుపై ఘన విజయం సాధించిందని మొదటగా బ్యాటింగ్ చేసిన జీవీఎంసీ జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసిందని జీవీఎంసీ తరపున సునంద 52, ప్రశాంత్ 31, జి శ్రీను 39 పరుగులు చేశారని, అనంతరం బ్యాటింగుకు దిగిన ఐసిఏ జట్టు 15.3 ఓవర్లలో 112 పరుగులు చేసి ఆల్ అవుట్ అయిందని తెలిపారు ఐసిఏ జట్టు తరపున ముకేశ్ 28, రెడ్డి 43 పరుగులు చేశారని జీవీఎంసీ తరపున త్రినాథ్ 5, అనిల్ 3 వికెట్లు తీసి జీవీ ఎంసీ జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి జివిఎంసి క్రికెట్ జట్టు టీమ్ సభ్యు లను, టీమ్ మేనేజర్ సన్యాసిరావు లను అభినందిస్తూ అలాగే జీవీఎంసీ కి మరిన్ని విజయాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**టెండరు నోటీస్**

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 28-10-2024 గం. 15.30 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.: 01 టెండరు నోటీస్ నెం.: ఎస్సిఆర్-బిజెడ్ఎ- ఎస్ఎన్టి- ఈ04-ఓటి24-25 తేది. 03.10.2024 పని పేరు : పని పేరు: బిజెడ్ఎ డివిజన్: విజయవాడ డివిజన్ యందు ప్లాన్ హెడ్ 5300 క్రింద ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.033 క్రింద మచిలీపట్నం, నర్సాపూర్, భీమవరం టౌన్ మరియు గుడివాడ స్టేషన్ల వద్ద నిర్మించనున్న ప్రతిపాదిత 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణమునకు సంబంధించి టెరికాం ఏర్పాట్లు. మొత్తం : (రూ): 15,37,167.00, ధరావత్తు : (రూ): 30800 పూర్తి చేయు కాలము 06 నెలలు సిటిబి : లేదు

వ.నెం.: 02 టెండరు నోటీస్ నెం.: ఎస్సిఆర్-బిజెడ్ఎ- ఎస్ఎన్టి- ఈ05-ఓటి24-25 తేది. 03.10.2024 పని పేరు : పని పేరు: బిజెడ్ఎ డివిజన్: విజయవాడ డివిజన్ యందు ప్లాన్ హెడ్ 5300 క్రింద ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.016 ప్రకారం క్రింద అనకాపల్లి, నిడదవోలు మరియు తాడేపల్లి గూడెం స్టేషన్ల వద్ద మరియు ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.031 ప్రకారం సామర్లకోట, అనపర్తి మరియు కాకినాడ టౌన్ స్టేషన్ల వద్ద. ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.019 ప్రకారం తెనాలి మరియు సింగరాయ కొండ స్టేషన్ల వద్ద మరియు ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.032 ప్రకారం ఒంగోలు స్టేషన్ వద్ద మరియు ఐఆర్పీఎస్ఎం ఐడి : నెం. 11.06.53.23.1.55.034 ప్రకారం గుంటల, బాపట్ల మరియు చీరాల స్టేషన్ల వద్ద 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ వంతెనల ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి టెలికాం ఏర్పాట్లు. మొత్తం : (రూ): 4590655.64 ధరావత్తు : (రూ): 91800 పూర్తి చేయు కాలము 12 నెలలు సిటిబి : లేదు

మూసివేయు తేదీ మరియు సమయం : 28.10.2024 గం. 15.30లకు
ఔత్సాహిక టెండరుదారులు టెండరు ముగించు తేదీకి ముందుగా దానికి సంబంధించి ఏవైనా మార్పులు/సవరణలు కలవేమో తెలుసుకొనుట కొరకు కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి) విజయవాడ

A1254

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్లోడింగ్ కొరకు వెబ్సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# మానవహారం జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల ఆరవ తారీకు గాజువాక నుంచి అగనంపూడి వరకు జరుగుతున్న మానవహారం జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం స్టీల్ ప్లాంట్ సి ఎం ఎస్ వద్ద నిర్వహించారు.

ఈ సమావేశంలో యు రామస్వామి మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో నియంతృత్వంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు రావలసిన హెచ్ఆర్ఏ, ఎలక్ట్రిక్ చార్జెస్ పెంపు తదితర కార్మిక ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన వివరించారు. ఒకపక్క ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయి ఉత్పత్తి చేస్తామని చెబుతూనే కార్మిక హక్కులను, ఉద్యోగ భద్రత ను తొలగిస్తూ, కార్మికులపై ఆర్థిక భారాన్ని పెంచుతూ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. కనుక యాజమాన్యం తన వైఖరిని మార్చుకొని కార్మికులపై జరుగుతున్న దాడిని తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా మార్చడంలో భాగంగా ఆరో తారీకు జరిగే మానవహారంలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలన్న చిత్తశుద్ధి రాజకీయ నాయకులకు లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేడు రాజకీయ నిర్ణయాన్ని ప్రభావితం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి ఎనిమిదో తారీకు జరిగే సమావేశంలో కార్మికులు ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, టి వి కె రాజు, నీలకంఠం, పుల్లారావు, వి ప్రసాద్, శంకర్రావు, శ్రీనివాస్ రెడ్డి, వి మురళి, శశి రెడ్డి, శ్రీరామచంద్ర రావు, సిహెచ్ వెంకట్రావు, దేముడు నాయుడు తదితరులతో పాటు వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏపీయూ ఎఫ్ఐడిసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి ఇన్చార్జి పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయవాడలోని శ్రీనివాస నగర్ లో ఉన్న ఏపీ యు ఎఫ్ ఐ డి సి సంస్థ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పాటు బోర్డు సభ్యులు భాద్యతలు చేపట్టారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారికీ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారికి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ గారికీ, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారి అధ్యక్షతన జరిగిన బోర్డు మీటింగ్ లో సిడిఎంఏ కమిషనర్ హరినారాయణ తో పలు అంశాలను చర్చించారు.సంస్థ అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు.ఈ సంధర్భంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఎమ్మెస్ ఎం. ఈ శాఖ మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్,విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు గారు,అనకాపల్లి శాసన సభ్యులు పెద్దలు కొణతాల రామకృష్ణ , శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి సుందరపు విజయ్ కుమార్ లు వేపాడ చిరంజీవి , దువ్వారపు రామారావు , హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యా, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, టీడీపి యువ నాయకులు పీలా శ్రీకాంత్,మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్,గండి బాబ్జీ, గవిరెడ్డి రామానాయుడు, పివిజె కుమార్ , సీతంరాజు సుధాకర్, సంస్థ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ కమిషనర్ కు గంట్ల అభినందనలు

## చీఫ్ సిటీ ప్లానర్ కు శుభాకాంక్షలు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రస్థాయిలో విశాఖ నగరానికి స్వచ్ఛ కార్పొరేషన్ అందించిన అవార్డ్స్ లో ప్రథమ కేటగిరిలో స్వచ్ఛ భాగీదారి అవార్డు లభించిన నేపథ్యంలో గ్రేటర్ కమిషనర్ పి. సంపత్ కుమార్ ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంటల శ్రీనుబాబు శుక్రవారం తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగానే కమిషనర్ కు సింహాద్రినాధుని జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. నగర ప్రజలు, మీడియా, స్వచ్ఛంద సంస్థల సహకారంతోనే విశాఖ నగరాన్ని స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఈ అవా ర్డును విశాఖ నగర ప్రజలకు అంకితం చేస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ తెలిపారు.

**గ్రేటర్ సీసీపీకి అభినందన:**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ చీటీ ప్లానర్గా నియమితులై శుక్రవారం బాధ్యత స్వీకరించిన ప్రభాకర్ రావును సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు శుక్రవారం తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జిల్లా అగ్ని మాపక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా జాజిమొగ్గల శ్రీను



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లాఅగ్ని మాపక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా జాజిమొగ్గల శ్రీను ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. విశాఖపట్నం జిల్లాలో మర్రిపాలెం అగ్నిమాపక కేంద్ర పరిధిలో మర్రిపాలెం అగ్ని మాపక కేంద్ర అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ కె.వి.టి.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఎన్నికల అధికారులుగా పివి సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారిగా డిఎల్ నారాయణ, గణేష్ సప్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షునిగా జాజి మొగ్గల శ్రీను. ఉపాధ్యక్షులుగా. కె.రమేష్ బాబు, సెక్రటరీ గా ఎం. తిరుమల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా. ఎస్.రామకృష్ణ, కోశాధికారి కదిరి యల్లాజీ , అడ్వైజర్ గా.యం.సురేష్. ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. వీరికి విశాఖపట్నం జిల్లా అగ్నిమాపక అధికారులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు. కె .చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి పి.బాల కృష్ణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పి.గోవింద్, మరియు సంఘ సభ్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ మారిపోయాడు: షర్మిల



తిరుపతి వారాహి సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు.

మీకు అధికారం శాశ్వతం అనుకోవద్దు. తిరుపతి సభలో రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని మీరు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవి, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించదగ్గవి కావు అని స్పష్టం చేశారు. మీ మత రాజకీయాల్లోకి రాహుల్ గాంధీని లాగడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది అని షర్మిల పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

"అధికారంలోకి వచ్చాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి వేషం, భాష రెండూ మారాయి. లౌకికవాద పార్టీగా ఉన్న జనసేన రైటిస్ట్ పార్టీగా మారిందా? బాధ్యత కలిగిన పదవిలో ఉంటూ... ఒక మతానికి చెందిన వేషం వేసుకుని, ఆ మతమే ముఖ్యమని మాట్లాడుతుంటే, ఇతర మతాలకు అభద్రతా భావం ఉండదా? ఎన్నికల్లో మీకు ఇతర మతాల వారు ఓట్లు వేయలేదా? ఇతర మతాల వారికి మనోభావాలు ఉండవా?

మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమైతే, అదే సిద్ధాంతానికి పవన్ కల్యాణ్ డబుల్ ఏజెంట్ గా మారాడు. ప్రధాని మోదీ డైరెక్షన్ లో యాక్టింగ్ చేసే మీకు రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతికత లేదు.

గోద్రా, మణిపూర్ లో ఊచకోత కోసింది బీజేపీ పార్టీ కాదా? అలాంటి పార్టీకి మద్దతిస్తున్న మీరు లౌకికవాదం పాటించాలని చెబితే నమ్మమంటారా? దేశంలో ప్రేమ, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అలాంటి వ్యక్తిపై వ్యాఖ్యలు చేయడం తగదు... మీ స్థాయిని దిగజార్చుకోవద్దు" అని షర్మిల స్పష్టం చేశారు.

# ఇది నా విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదు : వైవీ సుబ్బారెడ్డి

తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలుపరించడంపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఓ మీడియా చానల్ తో మాట్లాడుతూ, ఇవాళ సుప్రీంకోర్టు తీర్పును తన విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదని స్పష్టం చేశారు. ఇది కోట్లాది మంది భక్తులకు సంబంధించిన విషయం అని పేర్కొన్నారు. స్వతంత్ర సిట్ దర్యాప్తులో వాస్తవాలేంటో తెలుస్తాయని అన్నారు.

లడ్డూ కల్తీ జరిగిందని తమపైనా, తమ పార్టీ అధ్యక్షుడు జగన్ పైనా నిందలు మోపారని కూటమి నేతలపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారని, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో జరిగే దర్యాప్తులో వెంకటేశ్వరుడి ఆశీస్సులతో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

స్వతంత్ర సిట్ ను వేస్తున్నామని సుప్రీంకోర్టు చెప్పిందని, అందులో కేంద్రం నుంచి ఇద్దరు, రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి ఒక నిపుణుడు ఈ సిట్ లో సభ్యులుగా ఉంటారని వైవీ వివరించారు. ఇవాళ కోర్టులో జరిగిన ప్రొసీడింగ్స్ ను బట్టి చూస్తే... సిట్ నివేదికను మళ్లీ సుప్రీంకోర్టుకే సమర్పించాల్సి ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. అత్యున్నత న్యాయస్థానం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు.

ఎన్డీయే కూటమి చేస్తున్న ఆరోపణలు ఎంతో బాధ కలిగించాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు పరిధిలో విచారణ జరుగుతోంది కాబట్టి, ఈ విషయంపై ఇంతకంటే మాట్లాడలేనని స్పష్టం చేశారు.

తాను టీటీడీ చైర్మన్ గా వ్యవహరించిన సమయంలో కానీ, తన తర్వాత భూమన హయాంలో కానీ ఏఆర్ ఫుడ్స్ డెయిరీ నెయ్యి సరఫరా జరగలేదని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. కొత్త ప్రభుత్వం వచ్చాకే ఆ డెయిరీ నుంచి సరఫరా ప్రారంభమై ఉంటుందని తెలిపారు. ఎవరి హయాంలో టెండర్లు వేశారన్నది సిట్ దర్యాప్తులో తేలుతుందని అన్నారు.

# టిడిపి కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక సరఫరా చేసి భవనిర్మాణ కార్మికులను, నిర్మాణ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం .జగ్గు నాయుడు డిమాండ్ చేశారు.

జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని, ఇసుక కొరతను నివారించాలని కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన, అనంతరం ధర్నా జరిగింది.

ధర్నానుద్దేశించి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత తీవ్రంగా ఉంది .ప్రజలు కొందామంటేఇసుక దొరకడం లేదు. ధరలు రెట్టింపు అయ్యాయి. నిర్మాణాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి 50,000 మంది కార్మికులకు ఉపాధి పోయింది. ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. నిర్మాణరంగం మీద ఆధారపడిన ఇతర వ్యాపారాలు దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉచిత ఇసుక విధానం అమలు చేయాలి ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో టన్ను ఇసుక ధర 1070 రూపాయలు ఉండేది .నేడు అది 2000 నుండి 2300 అయింది. రెండున్నర యూనిట్ల ఇసుక 12000 రూపాయలు ఉండేది. నేడది 22 నుండి 24,000 అయింది. ఒక సిమెంట్ బస్తా ధర 370 రూపాయలు ఉంటే ఒక ఇసుక బస్తా ధర 300 నుండి 350 ఉంది. ఇసుక ధర పెరుగుదల తీవ్రతకు ఇది అద్దం పడుతోందన్నారు.

వరదలు వలన ఇసుక తీత నిలిచిపోయిందని ప్రభుత్వం చెబుతోంది. ఒరిస్సా లోను వరదలు వచ్చాయి.మరి ఒరిస్సా నుండి విశాఖకు ఇసుక ఎలా వస్తున్నదని ఆయన ప్రశ్నించారు. స్థానిక గెడ్డలు, నదులలో ఇసుక వెలికి తీత ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. ఆన్లైన్లో ప్రజలు బుకింగ్ చేసుకోవచ్చని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఈ బుకింగ్ రాజకీయ అధికార అండతో ఇసుక మాఫియా కు అడ్డాగా మారింది. రాత్రికి రాత్రి వీరు బుకింగులు చేసేస్తున్నారు. సాధారణ మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండటం లేదు. జిల్లాలోని భీమిలి, అగనంపూడి ముసర్లోవ స్టాక్ యార్డులో ఇసుక లేదు. రాజమండ్రి, శ్రీకాకుళం నుండి రావలసిన ఇసుక రావడం లేదు.నిర్మాణాలు ఆగిపోయి కార్మికులతో పాటు వీరూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం చెబుతున్న దానికి ఆచరణకు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు.

వైసిపి ప్రభుత్వం నదులు, గెడ్డలుఇసుక దోపిడీ చేస్తోంది. ప్రజలను దోచుకుంటోంది. ఇసుక మాఫియా పెరిగిపోయింది. మాకు అధికారం ఇవ్వండి ఉచిత ఇసుక ఇస్తాం .ప్రజల ఇళ్ల వద్దకే సరఫరా చేస్తాం. దళార్లు లేకుండా చేస్తాం. ఇసుక మాఫియాను భూస్థాపితం చేస్తామని ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి హామీ ఇచ్చింది. ప్రజలు నమ్మి కూటమికి బ్రహ్మరథం పట్టారు. కానీ నమ్మిన ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి ఇసుక విధానం అమలు లేదు. ఈ పద్ధతిని వెంటనే మార్చుకొని ఉచిత ఇసుక అమలు చేసి, ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు గత జగన్ ప్రభుత్వం నిలిపివేసి కార్మికులకు వీరి కుటుంబాలకు అన్యాయం చేసింది. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అని సభలు పెడుతున్నారు. తను ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక ఇవ్వకుండా సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయకుండా ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేసి భవనిర్మాణ కార్మికులను వీరి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు బి జగన్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి గంగారావు,ఆర్కే ఎస్ వి కుమార్, బి ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు బి రమణ ఎం సుబ్బారావు పి పైడ్రాజు ఏ నరేంద్ర కుమార్ ,అప్పలరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే అనసూయ , శ్రీనివాసరావు, బి వెంకటరావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం అమలు సంక్షేమ బోర్డు పథకాలు అమలు అయ్యేవరకు కార్మికుల పక్షాన ప్రజల పక్షాన సిపిఎం పార్టీ నిలుస్తుందని, ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. ఇంతటి ఆర్థిక ఇబ్బందులలో కూడా నేటి నిరసన ప్రదర్శన ధర్నాల్లో జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న కార్మికులందరికీ అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు అప్పలరాజు, ఆదినారాయణ, నరసింగరావు, గోపాలకృష్ణ ,మల్లేష్ ,రమణ, లక్ష్మణరావు ,రామకృష్ణ, పెంటారావు ,పోలా రావు ,ప్రకాష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు ప్రకారం ఇంట్లో తులసి చెట్టు ఎక్కడ ఉండాలంటే..



సృష్టిలో ప్రాణం ఉన్న ప్రతి ప్రాణికి వాస్తు చాలా అవసరం. మామూలుగా వచ్చే ఫలితాల కంటే వాస్తు ప్రకారం కచ్చితమైన దశ, దిశ తెలుసుకొని మనం నడుచుకుంటే అన్నీ శుభఫలితాలే వస్తుంటాయి. ఇంట్లో మొక్కలను పెంచుకునే వారు సింహద్వారానికి ఎదురుగా, కిటికీల ప్రక్కన చెట్లను పెంచకూడదు. ఇలా చేయటం వల్ల ఇంటి యజమానికి కీడు జరిగే ప్రమాదం వుంది. అన్ని రకాల పండ్ల చెట్లను పెంచాలనుకునేవారు ఇంటికి తూర్పు వైపున లేదా ఉత్తరం వైపున ఎక్కువగా ఖాళీ స్థలం వదిలి మిగతా దిక్కుల్లో ఈ చెట్లను పెంచాలి.

ఈశాన్య భాగంలో ఎటువంటి మొక్కలు పెంచకూడదు. తులసి, బిల్వం, జమ్మి, ఉసిరి, వేప, సరస్వతి మొక్క, బ్రహ్మకమలం, రుద్రాక్ష, మరువం, దవనం, పున్నాగ, కదంబం మొదలైన దేవతా మొక్కల్ని మనం ఇష్టం వచ్చిన దిశలో పెడితే అవి పెరగవు. ఎన్ని మొక్కలు నాటినా ఫలితం వుండదు. అదే వాస్తు ప్రకారం నాటితే అవి త్వరగా నాటుకొని ఏపుగా పెరగటం ప్రారంభిస్తాయి. వీటిని ఇంటికి ఆగ్నేయ దిశగా కాంపౌండ్ వాల్‌కి కనీసం ఐదు అడుగుల దూరంలో నాటాలి.

**తులసి మొక్క:** సాధారణంగా తులసి మొక్కలను భారతీయ గృహాలలో పవిత్రంగా భావిస్తారు. అందుకే ప్రతి ఇంటి ఆవరణలో తులసి మొక్కను ఉంచి పూజ చేస్తుంటారు. ఈ మొక్క మీ ఇంటిలో చెడు శక్తులను నియంత్రించడంతో పాటు అనేక వైద్య ప్రయోజనాలను అందిస్తుంది. తులసి మొక్కను మీ ఇంటికి ఉత్తర దిశలో లేదా తూర్పు దిశలో నాటాలి. అప్పుడు మీకు అదృష్టంతో పాటు సంపద కలుగుతుంది. తులసి మొక్క ఉండే ప్రాంతంలో సాయంత్రం చీకటి కాగానే తప్పనిసరిగా దీపం లేదా లైట్ ఉంచాలి. మీరు తులసి మొక్కను ఇంటి తోటలో లేదా పూజ గదిలో చిన్న కుండీలో ఏర్పాటు చేసుకోవచ్చు.

**మల్లె చెట్టు:** సాధారణంగా మల్లెపూలు ఇష్టపడని మగువలు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇంట్లో ఏ పూజ జరిగినా, ఏ వేడుక జరిగినా దేవుడి పటాలతో పాటు ఆడవారి జడలలో మల్లెపూలు ఉండటం తప్పనిసరి. మల్లెలు ఇచ్చే సువాసన చాలా మధురంగా ఉంటుంది. అందువల్ల మల్లె మొక్కలను ఇంట్లో పెంచుకోవడానికి చాలామంది ఆసక్తి చూపిస్తారు. ఈ మొక్కలను తూర్పు దిశలో సరైన సూర్యకాంతి లభించే ప్రదేశంలో నాటాలి. ఇంట్లో మల్లె మొక్కలను సరైన దిశలో ఉంచితే మనసుకు ఎంతో ప్రశాంతత లభించడమే కాకుండా మనలోని ఒత్తిడి మటుమాయం అవుతుందని వాస్తు నిపుణులు చెప్తున్నారు.

**లిల్లీ చెట్టు:** గాలిని శుద్ధి చేయడానికి లిల్లీ మొక్కలు ప్రసిద్ధి. అందుకే లిల్లీలను చాలామంది ఇండోర్ ప్లాంట్‌గా వాడుతుంటారు. ఎందుకంటే ఈ మొక్కలు పెరిగేందుకు తక్కువ సూర్యకాంతి, తక్కువ నిర్వహణ అవసరమవుతుంది. లిల్లీ చెట్లను ఇంట్లో పెంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది. వీటిని వాస్తు ప్రకారం లివింగ్ లేదా బెడ్ రూంలలో పెట్టుకుని పెంచుకోవచ్చు. అయితే పింక్ లిల్లీలను కాకుండా వైట్ లిల్లీలను ఇచ్చే మొక్కలను మాత్రమే ఇంట్లో పెట్టుకోవాలని గుర్తుపెట్టుకోండి.

**ద్రాక్ష మొక్కలు లేదా మనీప్లాంట్లు:** మనలో చాలామంది ఇంటి ప్రవేశ ద్వారం వద్ద అల్లుకునే లక్షణం కలిగి ఉండే ద్రాక్ష మొక్కలు లేదా మనీ ప్లాంట్లను పెడుతుంటారు. వాస్తు ప్రకారం మనీ ప్లాంట్లు పెంచాలంటే అవి పాకడానికి అనువుగా ఉండే చెక్క కర్రలు లేదా తీగలు ఏర్పాటు చేయాలి. ఇంటి ప్రవేశ ద్వారం వద్ద అవి ఏర్పాటు చేయలేం కాబట్టి మనీప్లాంట్లను ఇంటి బాల్కనీలు లేదా గార్డెన్‌లలో ఏర్పాటు చేసుకోవాలి. ఈ చెట్లు పైకి పెరిగేలా చూసుకోవాలి. అంతేకాకుండా ఈ చెట్లు సపోర్ట్ కోసం వేరే మొక్కలలో అల్లుకోకుండా ఏర్పాటు చేయడం గుర్తుపెట్టుకోవాలి.

**బొన్సాయ్ మొక్కలు:** బొన్సాయ్ మొక్కలు చాలా ఆకర్షణగా కనిపిస్తాయి. కానీ వాస్తు ప్రకారం ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోవడం మంచిది కాదు. ప్రకృతికి వ్యతిరేకంగా ఏం చేసినా అది మనకు మంచిది కాదని వాస్తు నిపుణులు భావిస్తున్నారు. పెద్ద చెట్ల వేర్లు, కొమ్మలు ఇంట్లో పెరగడం మంచిది కాదు. అందువల్ల మీ ఇల్లు లేదా కార్యాలయాల్లో బొన్సాయ్ మొక్కలను పెంచుకోవడం ద్వారా మీరు ప్రతికూల శక్తులను పొందే అవకాశం ఉంటుంది.

**కొబ్బరి, అరటి, బాదం, తమలపాకు చెట్లను ఎక్కడ నాటుకోవాలి?** ఈశాన్యం భాగం ఈక బరువును కూడా మోయకూడదు అని నిపుణులు చెప్తుంటారు. అంటే అంత తక్కువ బరువు కూడా ఆ దిశలో ఉంచకూడదని అర్థం. అరటి చెట్టును దక్షిణ దిశలోనే వేసుకోవాలి. కొబ్బరిచెట్టు నైరుతీ దిశలో పెంచాలి. వీలుకాకపోతే ఆగ్నేయం, వాయవ్యంలో పెంచటం ఇబ్బందికరం కాదు. బాదం చెట్టును ఇంటి ఎదురుగా పెంచకూడదు. తమలపాకుల మొక్కను ఇంట్లో పెంచటం లక్ష్మీ ప్రదం. దక్షిణ దిశ ఈ మొక్కకు శుభం.

**పూల మొక్కలు ఎక్కడ ఉంచుకోవాలి?** పూలకోసం పూల మొక్కలను కుండీల్లో పెంచుకునేవారు ఆ కుండీలను ఇంటికి దక్షిణంలో, పడమర, నైరుతి, ఆగ్నేయం, వాయవ్యంలో వుంచవచ్చు. తూర్పు, ఉత్తరం, ఈశాన్యాలలో కుండీలను ఉంచరాదు. తులసి మొక్కను పెంచే కుండీని పూల మొక్కల కుండీల్లో కలిపి పెంచరాదు. పాలు కారే చెట్లు, ముళ్ల చెట్లు, గోరింట, జువ్వి, చింత, మర్రి, కుంకుడు, మునగ, నేరేడు, రేగు, జీడి మామిడి, పోక, అవిశ మొదలైన రకరకాల చెట్లని ఇంటికి కనీసం యాభై అడుగుల దూరంలో సపరేట్ కాంపౌండ్ వాల్ కట్టి ఆ ప్రదేశంలోనే వీటిని పెంచాలి. అంటే ఇంటి వాస్తుకి ఈ మొక్కలు పెంచే ప్రదేశం వాస్తుకి సంబంధం లేకుండా ఉండాలి. అందులోకి వెళ్లే గేటు కూడా ప్రత్యేకంగా వుండాలి. ఇలా చేయటం వల్ల ఇంట్లో నివసించేవారికి మేలు జరుగుతుంది.

**కూరగాయల మొక్కల కోసం..** కూరగాయల మొక్కలను ఈశాన్య దిశలో కాకుండా ఇంటి ఆవరణలో ఎక్కడైనా పెంచుకోవచ్చు. ఇంటి ఆవరణలో తూర్పు దిశలో రావిచెట్టు, పడమరలో మర్రి చెట్టు, ఉత్తరంలో మేడి చెట్టు, దక్షిణంలో జువ్విచెట్టును పెంచరాదు. నైరుతి దిశలో రేగుచెట్టు, దానిమ్మ, సీతాఫలం వుండకూడదు. వాయవ్యంలో ఉసిరి, దేవదారు, మోదుగ, అశోక చెట్లు వుండకూడదు. ఈశాన్యంలో అశోక, జమ్మి, పొగడ, సంపంగి, మల్లె, పిప్పలి వుండకూడదు. పడమర పనస, దక్షిణాన పోకచెట్టు, కొబ్బరి చెట్టు పెంచరాదు. మోదుగ, సంపెంగ, మద్ది, గానుగ తదితర మొక్కలను ఇంటి ప్రహరీగోడ లోపల పెంచకూడదు.

# జొన్న రొట్టె నిజంగా ఆరోగ్యానికి మంచిదా..



జొన్న రొట్టెలతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వారు చెప్తున్నారు. మన ఇండియాలో జొన్నలను ఒక్కో చోట ఒక్కోలా పిలుస్తారు. కొన్ని చోట్ల జొవార్ అంటే, ఇంకొన్ని చోట్ల సొర్ఘమ్ అంటారు. ఇంకొందరు అయితే జొన్నలను కొత్త రకం క్వినోవా అని పిలుస్తున్నారు. గతంలో జొన్న రొట్టెలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే తినేవారు. ఈ మధ్య కాలంలో జొన్నరొట్టెల వాడకం బాగా పెరిగింది. ఇంతకుముందు చపాతీ మాత్రమే తినేవాళ్లలో చాలా మంది ఇప్పుడు జొన్న రొట్టెలు తినడానికి ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం. ఎముక పుష్టి కూడా ఉంటుంది. జొన్న రొట్టెలు, జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెప్తున్నారు.

**జొన్నరొట్టెలతో ఆరోగ్య ప్రయోజనాలు:** ఇందులో గ్లూటెన్ ఉండదు. ఫైబర్ అధికంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 ఉండడం వల్ల ఎముకలు బలపడతాయి. బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది. జీవక్రియను పెంచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. శక్తిని అందిస్తుంది. రక్త ప్రసరణ పనితీరును మెరుగుపరుస్తుంది. నిజానికి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా, మంచి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.అలా కాకుండా అవసరానికి మించి చెడు కొలెస్ట్రాల్ పెరిగితే. వెంటనే గుండె జబ్బులు దాడి చేస్తాయి.అయితే జొన్న రొట్టెలను తీసుకోవడం వల్ల.వాటిలో ఉండే ఫైబర్ అదనంగా పెరిగిన బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను కరిగించేస్తుంది. అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెపోటు, ఇతర గుండె సంబంధిత జబ్బులు రాకుండా ఉంటాయి.ఇక ఈ జొన్న రొట్టెలను రోజుకు రెండు చప్పున ప్రతి రోజు తీసుకున్నా.. ఎలాంటి సమస్య ఉండదు. ఇవి ఫాస్ట్‌గా డైజెస్ట్ అవ్వడంతో పాటు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అంతేకాకుండా అధిక బరువును అదుపులోకి తెస్తాయి.

**జొన్న రొట్టెలు తయారుచేసే విధానం:** జొన్నలతో సులభంగా అయ్యే వంట జొన్నరొట్టెలు. జొన్న రొట్టెల తయారీకి కావాల్సిన పదార్థాలు రెండు కప్పుల జొన్న పిండి, సరిపడా నీళ్లు. తయారీ ఎలా ఉంటే... జొన్న పిండి బౌల్‌లోకి తీసుకున్నాక... కొద్ది కొద్దిగా నీళ్లు పోసుకుంటే ముద్ద చేసుకోవాలి. చపాతీ ముద్దలా కలిపి, వాటిని బాల్స్‌గా చేసుకోవాలి. ఆ బాల్స్‌ను కాటన్ క్లాత్‌పై పెట్టి, రోటీ తరహాలో పలుచగా అయ్యేలా చేత్తో నొక్కాలి. మరీ పలుచగా, మరీ దలసరిగా కాకుండా చూసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌ను వెలిగించుకొని... రోటీ పెనంపై వేసి కాల్చుకోవాలి. మీకు నచ్చిన కూర, చట్నీతో ఈ రొట్టెలను తినేయొచ్చు.

# చింతచిగురును ఉడికించిన నీటితో పుక్కిలిస్తే...



చింత చిగురును ఆహారంలో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్‌గా పని చేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చింతచిగురు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఈ చిగురును ఉడికించిన నీటితో పుక్కిలిస్తే గొంతునొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమటరీ గుణాలు చింత చిగురులో ఉండటమే ఇందుకు కారణం. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలిగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది. ఈ చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠపరుస్తాయి. తరచూ చింత చిగురును తింటే ఎముకలు ధృడత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్‌తో బాధపడేవారు చింత చిగురును తమ ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గుండె జబ్బులను చింత చిగురు దరిచేరనీయదు. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి అవసరమైన పోషకాలను అందించడమే గాక, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింత చిగురును పేస్ట్‌లా చేసి కీళ్ళపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

# ఇంట్లోనే జుట్టుని స్ట్రెయిటనింగ్ చేసుకోండిలా..

షాంపూ చేసిన తర్వాత మీ జుట్టు చిక్కుచిక్కుగా తయారవుతుంది. చూసే వారికి ఎలానో అనిపిస్తుంటుంది. అందుకోసమే చాలా మంది హెయిర్ స్ట్రెయిటనర్లను ఉపయోగిస్తారు. మార్కెట్లో పలు రకాల కంపెనీల హెయిర్ స్ట్రెయిట్నర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ ఎలక్ట్రిక్ హెయిర్ స్ట్రెయిట్నర్లతో మీ జుట్టును స్ట్రెయిట్ చేసుకోవడం వల్ల జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. అందుకోసమే చాలా మంది ఎలక్ట్రిక్ హెయిర్ స్ట్రెయిట్నర్లను వాడేందుకు జంకుతారు. కొంత మంది భయాన్ని వదిలి వాడినా కూడా అనేక రకాల జుట్టు సమస్యలతో బాధపడతారు.

కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ హెయిర్ డ్రయ్యర్ లేకుండా స్ట్రెయిట్ చేసుకునే విధానం అందుబాటులోకి వచ్చింది. దీంతో అనేక మంది ఈ విధానాన్ని అవలంభిస్తున్నారు. ఈ విధానం చాలా ఈజీగా ఉంటుంది. అలాగే ఎటువంటి సైడ్ ఎఫెక్టులు కూడా ఉండవు. కావున ఎక్కువ మంది ఈ విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సింపుల్ విధానం గురించి ఒక సారి తెలుసుకుంటే..

స్ట్రెయిట్ హెయిర్ అనేది చూసేందుకు స్టైలిష్గా కనిపిస్తుంది. కాబట్టి అనేక మంది స్ట్రెయిట్ హెయిర్ కోసం ఆరాటపడుతారు. కానీ ఇలా స్ట్రెయిట్ హెయిర్ కోసం చూసేవారు చాలా సమస్యలను ఫేస్ చేయవలసి వస్తుంది. ఎలక్ట్రిక్ హెయిర్ డ్రయర్ లను వాడడం చాలా మంది పూర్తిగా తగ్గించేశారు. స్ట్రెయిట్ హెయిర్ అనేది మీకు చాలా అందాన్నిస్తుంది. మన జుట్టులో కూడా చాలా రకాలు ఉంటాయి. కొంత మంది వెంట్రుకలు ఏం చేయకుండానే స్ట్రెయిట్గా ఉంటాయి. కొంత మంది వెంట్రుకలు మాత్రం రింగులు, రింగులుగా ఉండి తరుచూ చిక్కులు పడుతాయి. ఇలాంటి వారు తమ జుట్టును స్ట్రెయిట్ చేయించుకోవడం చాలా అవసరం. ఇలా చేయించుకోవడం వలన జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. హెయిర్ స్ట్రెయిట్ చేయించుకోవడానికి సహజ పద్ధతులను వాడడం వలన ఉత్తమ ఫలితాలు వస్తాయి. ఈ సహజ పద్ధతుల వలన ఎటువంటి జుట్టు సమస్యలు రాకుండా ఉంటాయి. సహజ పద్ధతులను ఉపయోగించడం వలన జుట్టు స్ట్రెయిట్ కావడానికి కొంత ఎక్కువ సమయం పట్టవచ్చు. కానీ జుట్టును స్ట్రెయిట్ చేయించుకున్నాక మీ జుట్టులో వస్తున్న మార్పులను చూసి మీరే నమ్మలేకుండా ఉంటారు. ఈ విధానాన్ని ఉపయోగించడం వలన మీరు ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుంటుంది.

**ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానాలు:** కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్ ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకోవడం. హెయిర్ స్ట్రెయిట్‌నింగ్ కోసం హాట్ ఆయిల్ ట్రీట్ మెంట్ను వాడడం. మిల్క్ స్ప్రే విధానం. కోడిగుడ్లు మరియు ఆలివ్ ఆయిల్ ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం. పాలు మరియు తేనెను ఉపయోగించి.. రైస్ ఫ్లోర్ మరియు ఎగ్ మాస్క్ ను



ఉపయోగించి.. బనానా మరియు పపాయా (పొప్పడి పండు) ఉపయోగించి హెయిర్ స్ట్రెయిట్ చేసుకునే విధానం..

అలోవేరా ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం.. బనానా, పెరుగు, మరియు ఆలివ్ ఆయిల్ ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం. ఆపిల్ సైడర్ మరియు వెనెగర్ను ఉపయోగించి.. పైన పేర్కొన్న సింపుల్ మెథడ్స్ ను ఉపయోగించుకుని మనం ఇంట్లోనే ఉండి మన జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుంటుంది. కానీ ఈ పద్ధతులను ఉపయోగించే ముందు మనం పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్ ఉపయోగించి.. కోకోనట్ మరియు లెమన్ జ్యూస్ను ఉపయోగించి ఇంట్లోనే ఉంటూ హెయిర్ ఎలా స్ట్రెయిట్ చేసుకోవచ్చో మనం డీటెయిల్డ్గా తెలుసుకుందాం. ఇందుకోసం కావాల్సినవి.

కప్ కోకోనట్ మిల్క్. ఒక టేబుల్ స్పూన్ లెమన్ జ్యూస్ ప్రిపరేషన్ టైమ్..

ఇలా కోకోనట్ మిల్క్ మరియు లెమన్ జ్యూస్ను కలిపి తయారు చేసిన మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసుకోవాలా? ఎంత సేపు ఉంచుకోవాలి? అనే సందేహాలు ప్రతి ఒక్కరిలో కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసే ముందు బాగా కలిపి తర్వాత దానిని రాత్రంతా రిఫ్రిజిరేటర్లో అలాగే ఉంచి తెల్లారిన తర్వాత మన జుట్టుకు అప్లై చేసుకుని ఒక 30 నిమిషాల తర్వాత హెడ్ బాత్ చేయాలి. అప్పుడు మీ జుట్టులో వచ్చిన మార్పులను చూసి మీరే ఆశ్చర్యపోవడం ఖాయం.

**ఎంతసేపు కలిపి ఉంచాలి.**

కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్లను కలిపి పై మిశ్రమాన్ని ఎంత సేపు ఉంచాలి? అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. పై రెండు పదార్థాలను కలిపిన మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిడ్జ్లో ఉంచాలి. తెల్లవారిన తర్వాత జుట్టుకు అప్లై చేసుకోవాలి.

**ఎలా చేయాలంటే..** కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్లను బాగా కలిపి ఆ మిశ్రమాన్ని బాగా మిక్స్ చేయాలి. ఇలా చేయడం వలన ఆ రెండు పదార్థాలు తొందరగా ఒకదానితో మరొకటి కలిసి పోతాయి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిడ్జ్ లో ఉంచాలి.

ఉదయం పూట ఈ మిశ్రమాన్ని ఫ్రిడ్జ్ లో నుంచి బయటకు తీసి మీ హెయిర్ కు కుదుళ్ల నుంచి అప్లై చేయాలి. జుట్టు చివరలకు కూడా ఈ మిశ్రమం చేరేలా చూసుకోవాలి.

అలా అప్లై చేసిన తర్వాత మీ జుట్టును ఒక 30 నిముషాల పాటు ఫ్రీగా వదిలేయాలి. 30 నిమిషాల తర్వాత మీరు మీ హెయిర్ ను షాంపూతో వాష్ చేయాలి. ఇందుకోసం చల్లటి నీటిని మరియు ఎటువంటి సల్ఫేట్ మిశ్రమం లేని షాంపూను వాడాలి.

**ఎన్ని రోజులకోసారి?** జుట్టుకు కొబ్బరి పాలు మరియు నిమ్మరసాన్ని అప్లై చేసుకోవడం వలన జుట్టు స్ట్రెయిట్ అవుతుందని చెప్పారు. ఆ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకుని ఎలా వాడాలో కూడా వివరించారు. కానీ ఎన్ని రోజులకోసారి ఇలా కొబ్బరి పాలు, లెమన్ జ్యూస్ల మిశ్రమం తయారు చేసి వాడాలనే విషయం గురించి ఏం చెప్పలేదని చాలా మంది ఆలోచిస్తుంటారు. అలా ఆలోచించే వారి కోసమే ఈ మిశ్రమాన్ని ఎన్ని రోజులకోసారి వాడాలనే విషయం గురించి నిపుణుల సలహాను తీసుకున్నాం. ఈ ప్రాసెస్ను వారానికి ఒక సారి చేసుకుని మీ జుట్టుకు అప్లై చేసుకోవడం వలన స్ట్రెయిట్గా తయారయి చాలా బ్యూటీఫుల్ లుక్ వస్తుంది.

**ఇది ఎలా పని చేస్తుందంటే..** లెమన్ జ్యూస్ మరియు కోకోనట్ పాల మిశ్రమాన్ని కలిపి జుట్టుకు అప్లై చేయడం వలన మీ జుట్టు స్ట్రెయిట్గా మారుతుందని తెలుసుకున్నాం కదా. అసలు జుట్టు ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మంది సందేహిస్తుంటారు. ఈ మిశ్రమంలో ఉండే లెమన్ జ్యూస్ అనేది మీ జుట్టును స్ట్రెయిట్ చేయడంలో సహాయపడుతుంది. ఇంకా లెమన్ జ్యూస్కు కోకోనట్ మిల్క్ ను కూడా కలిపాం కాబట్టి ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇలా చేయడం వలన మీ జుట్టుకు %జ% విటమిన్ అందుతుంది. ఈ విధానం వలన మీ జుట్టు చాలా సిల్కీ మరియు స్ట్రెయిట్గా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇలా తరుచూ చేస్తుండడం వలన మీరు మీ జుట్టులో వస్తున్న మార్పులను ఈజీగా గమనిస్తారు. మొదటి సారి ఈ పద్ధతి ద్వారా జుట్టును స్ట్రెయిట్నింగ్ చేసుకున్న దానికంటే తర్వాత సార్లు చేసినపుడు చాలా స్మూత్ గా తయారవుతుంది.

**హాట్ ఆయిల్ ట్రీట్మెంట్ విధానం..** కోకోనట్ మిల్క్ మరియు లెమన్ జ్యూస్ల మిశ్రమం ఉపయోగించి జుట్టును ఎలా సింపుల్ గా స్ట్రెయిట్ చేసుకోవచ్చో అనే విషయం గురించి తెలుసుకున్నాం. ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు హాట్ ఆయిల్ ట్రీట్ మెంట్ అనే మరో పద్ధతి కూడా అందుబాటులో ఉంది. ఆ పద్ధతి గురించి తెలుసుకుంటే..

**ఏం కావాలంటే..**

ఒక టేబుల్ స్పూన్ క్యాస్టర్ ఆయిల్, ఒక టేబుల్ స్పూన్ కోకోనట్ ఆయిల్, జుట్టుకు అప్లై చేసి ఎంత టైం ఉంచాలి..

రెండు నిముషాలు ప్రాసెసింగ్ టైమ్. . 45 నిముషాలు

పైన పేర్కొన్న విధంగా కోకోనట్ ఆయిల్, క్యాస్టర్ ఆయిల్ లను కలిపి వాటిని బాగా కలిసేలా చేయాలా. అనంతరం ఈ రెండు రకాల నూనెలు కొద్దిగా వెచ్చగా అయ్యే వరకు వాటిని స్టవ్ మీద ఉంచి వేడిచేయాలి.

ఈ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించండి. మీరు మీ జుట్టుకు మొత్తం ఆ నూనెను రాసిన తర్వాత.. ఓ 15 నిముషాల పాటు మీ తలను మసాజ్ చేయండి. అటు తర్వాత ఆ మిశ్రమాన్ని రాసిన మీ హెయిర్ను మరో 30 నిముషాల పాటు అలాగే వదిలేయాలి. అటు తర్వాత మీ తలను చల్లని నీటితో షాంపూ చేయాలి. షాంపూలో సల్ఫేట్ లేకుండా చూసుకోవాలి.

ఎన్ని రోజులకోసారి? వారానికి రెండు సార్లు ఇది ఎలా పనిచేస్తుందంటే..

కొబ్బరి నూనె మరియు క్యాస్టర్ ఆయిల్స్ మిశ్రమాన్ని మన హెయిర్ కు పట్టించడం వలన మన హెయిర్ ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మందిలో సందేహం కలుగుతుంది. కానీ క్యాస్టర్ ఆయిల్ అనేది జుట్టు కుదుళ్ల వరకు వెళ్లి డ్యామేజ్ అయిన జుట్టును రిపేర్ చేస్తుంది. ఇలా చేయడం వలన మీ హెయిర్ ను ముడి వేసుకోకుండా లీవ్ చేసినా కానీ చిక్కులు పడవు. మరియు మీ హెయిర్ చాలా హైడ్రేట్ గా ఉన్న ఫీలింగ్ మీకు కలుగుతుంది. ఈ విధంగా చేయడం వలన మీ జుట్టు చాలా స్మూత్ గా తయారవుతుంది. అంతే కాకుండా మునుపటి కన్నా చాలా షైన్గా కనిపిస్తుంది.

**మిల్క్ స్ప్రే విధానం..** ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్గా అందంగా చేసుకునేందుకు మిల్క్ స్ప్రే విధానం కూడా అందుబాటులో ఉంది. ఈ విధానంలో ఏం చేస్తారంటే..

ఏం కావాలంటే.. కప్ మిల్క్. స్ప్రే బాటిల్. ప్రిపరేషన్ టైమ్. 2 నిమిషాలు.. ప్రాసెసింగ్ టైమ్.. 30 నిముషాలు

**తయారు చేసే పద్ధతి..** ముందుగా తీసుకున్న పాలను స్ప్రే బాటిల్లో పోయాలి. ఇలా స్ప్రే బాటిల్లో పోసిన పాలను మీ జుట్టు మొత్తం తడిచే వరకు స్ప్రే చేయాలి. ఇలా స్ప్రే చేసిన తర్వాత 30 నిముషాల పాటు అలాగే వదిలేయాలి. అటు తర్వాత చల్లని నీటితో జుట్టును శుభ్రంగా కడుక్కోవాలి.

**ఎన్ని రోజులకోసారి?** వారానికి 1-2 సార్లు. మీ సమయాన్ని బట్టి ఈ విధానంలో మన జుట్టును ఆరోగ్యకరంగా ఉంచుకునేందుకు వీలుంటుంది. ఎక్కువ బిజీగా ఉన్న వారు వారానికి ఒక రోజు మాత్రమే పాలతో స్ప్రే చేసి జుట్టును శుభ్రం చేసుకుంటారు. కానీ తక్కువ బిజీగా ఉండి టైమ్ ఉన్న వాళ్లు ఈ విధానం ద్వారా జుట్టును వారానికి రెండు సార్లు కూడా శుభ్రం చేసుకోవచ్చు.

**ఇది ఎలా పని చేస్తుందంటే..** జుట్టు మీద పాలను స్ప్రే చేసి అరగంట తర్వాత కడుక్కోవడం వలన జుట్టు ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మంది ప్రశ్నలు వేస్తారు. కానీ ఈ విధానం వలన జుట్టు స్ట్రెయిట్ అవడంతో పాటు స్మూత్గా కూడా తయారవుతుంది. పాలల్లో ఉండే ప్రొటీన్ల వలన మన జుట్టుకు అనేక పోషకాలు అందుతాయి. వీటన్నింటి వలన మీ జుట్టు మీరు లీవ్ చేసినా సరే చిక్కుముడులు పడకుండా స్ట్రెయిట్గా ఉంటుంది. అంతే కాకుండా మీ జుట్టు కూడా చాలా స్మూత్గా కనిపిస్తుంది.

పైన పేర్కొన్న మూడు విధానాలు మాత్రమే కాకుండా ఇంకా చాలా రకాల విధానాల ద్వారా జుట్టును ఇంట్లోనే ఉండి స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుపడుతుంది. ఈ సింపుల్ పద్ధతులను ఉపయోగించి ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుపడుతుంది.

# "సూపర్ సిక్స్ ఎప్పుడూ అమలు చేస్తావ్ చంద్రబాబు"



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు చేయలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ప్రశ్నించారు. ఆయన విశాఖపట్నం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. కానీ మూడు నెలలు కావస్తున్నా ఉచిత బస్సు ఇంకా రాలేదని మండి పడ్డారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదన్నారు. దమ్ముంటే తెలంగాణ, కర్నాటక మాదిరిగా పథకాలు అమలు చేయాలని కోరారు. అమరావతి, పోలవరం విషయంలో కొంగ జపం చేస్తున్నారని, నిజాయితీగా రాష్ట్ర రాజధాని త్వరగా నిర్మించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 30 వేల కోట్లు దేనికి ఖర్చు చేశారని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం రాజకీయ పార్టీలు, కాంట్రాక్టర్లకు మాత్రమే వరంగా మారిందన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా పోలవరం మీద కూడా విచారణ చేయించాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కయినా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్రం కుట్ర పన్ని ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు వల్లనే ప్రైవేటీకరణ ఆగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హర్యానా ఎన్నికల తర్వాత ఎప్పుడైనా కూలిపోతుందన్నారు. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా ఓడిపోతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు అంత అదృష్టవంతుడు వేరొకరు లేరని అభివర్ణించారు. కేంద్రంలో ఆయనకు అన్ని అవకాశాలు కలిసి వచ్చాయని, ఈ మంచి అవకాశాన్ని జారవిడచకుండా అవకాశం తీసుకుని నిజాయితీగా రాష్ట్రానికి రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.దేశంలో నిరుద్యోగం, ఆకలి, పన్నులు పెరుగుతున్నాయన్నారు. వాటి నిర్మూలన పక్కన పెట్టి రాజకీయంగా తిరుపతి లడ్డూ వివాదం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కల్తీ నిజం, జంతు కొవ్వు అబద్ధమన్నారు. తాను కూడా నెయ్యి పరిశీలించానన్నారు. నెయ్యి గడ్డ కట్టకుండా నూనె మాదిరిగా వుందన్నారు. అక్కడి సిబ్బంది అందరూ బ్రాహ్మణులు ఉన్నారన్నారు. లడ్డూ ధర 20 నుంచి 50 రూపాయలకు పెరిగిందన్నారు. లడ్డూ నాణ్యత తగ్గిందన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు స్థాయి మరిచి మాట్లాడారన్నారు. కోట్లాది భక్తులు విశ్వసిస్తున్న వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతిని బీజేపీ, జనసేన పార్టీలు తిరుపతి కి నష్టం చేస్తున్నాయన్నారు.తిరుమల పవిత్ర కాపాడాలన్నారు. నెయ్యి ధర 700 రూపాయలు వుంటే 315 కి నాణ్యమైన నెయ్యి ఎట్లా వస్తుందని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రసంగము బాధ కలిగించిందన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నా తమకు రాష్ట్రంలో సరైన చర్మిష ఉన్న నాయకులు లేరని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గార సూర్యారావు పాల్గొన్నారు.

# బాకరాపురం రామాలయం నూతన కమిటీ ఏర్పాటు



పులివెందుల, (విశాఖ సమాచారమ్): వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పులి వెందుల నియోజకవర్గం బాకరాపురం రామా లయం ముందు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జిగా కంచర్ల శివప్రసాద్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా వంగనూరు గంగాధర్ వేమల మండల ఇన్చార్జిగా అర్లకుంట వెంకట కృష్ణ పులివెందుల మండల ఇన్చార్జిగా దొండ్ల వాగు రాము పులివెందుల మహిళా ఇన్చార్జిగా వి.నిర్మల తొండూరు మండలం ఇన్చార్జి బ్రహ్మానంద రెడ్డి లింగాల మండలం ఇన్చార్జిగా కమటం ఈశ్వర్ రెడ్డి నియమించడం జరిగింది.

ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్యం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో అన్ని మండలాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది వికలాంగుల సమస్యల మీద మాట్లాడుతూ పోరాటాలతోనే ఈరోజు పింఛన్ 6000 తీసుకుంటున్నాం అలాగే జిల్లా సమస్యల పైన కూడా ప్రభుత్వం వికలాంగులకు రావలసిన త్రీ వీలర్ స్కూటర్లు అలాగే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది వివాహ ప్రోత్సాహ బహుమతి లక్షల 50 వేలు వెంటనే మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తా బ్యాంకు రుణాలను లక్ష నుండి 10 లక్షల వరకు షూరిటీ సంబంధం లేకుండా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం వికలాంగులకు హక్కుల 2016 చట్టాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి ప్రతి వికలాంగునికి వివాహంతో వివాహంతో సంబంధం లేకుండా అంతేగా కార్డు ద్వారా 35 కేజీల బియ్యం అందించాలి ప్రతి వికలాంగుడు వికలాంగురాలు కుటుంబాలకు ఆరు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలి కోరుచున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు డి మాతయ్య జిల్లా కార్యదర్శి వి.గంగాధర్ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి కే శివప్రసాద్ రెడ్డి వేముల మండలం ఇన్చార్జ్ఏ వెంకటకృష్ణ మహిళ ఇన్చార్జి వి నిర్మలమ్మ చంద్రకళ ఎన్ చిన్న రామకోటి వై ఈశ్వరమ్మ వై రామచంద్ర రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మధురవాడ టైలర్స్ కోలనీలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు,లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ పూజలు నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు . ముందుగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య జలాభిషేకములు,విశేష అలంకరణ ,అమ్మవారి అవతార హెూమము ,సహస్ర కుంకుమార్చన ,తీర్థ ప్రసాద వితరణ గావించారు . అదే విధంగా సాయంత్రం ప్రదోషకాల పూజ ,సహస్ర కుంకుమార్చన ,స్వస్తి,తీర్థ ప్రసాద వితరణ గావించారు. మొదటి రోజు జరిగిన ప్రత్యేక కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్ ,తెంటు మాధవి,బంగారు అశోక్ కుమార్ .బంగారు ఝాన్సీ ,తెంటు భరణ్ కుమార్,కౌశిక్,కార్తిక్ ,నవగాని శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌ని కలిసిన విశాఖ నగర జనసేన పార్టీ శ్రేణులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌ని విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాఖ జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జి లు, కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు కమిషనర్ గారికి శాలువా వేసి, పూలబొకే అందజేశారు. అనంతరం జీవీఎంసీ పరిధిలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. వార్డ్ పరిధిలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు ఉషాకిరణ్, సందీప్, శివ ప్రసాద్ రెడ్డి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి జీకే, కార్పొరేటర్లు నాగరాజు, గోవింద రెడ్డి, ఉష, సూర్య కుమారి, కామేశ్వరి, శ్రీ పుర్రె సురేష్ పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభం అయినా శ్రీ మావిళ్ళమ్మ వారి నవరాత్రి మహోత్సవాలు

### శుక్రవారం కనుమూరి రామకృష్ణంరాజు దర్శనం

మచిలీపట్నం, (ఆర్.ఎన్.ఐ): దసరా నవరాత్రి సందర్భంగా భీమవరం లోని గ్రామదేవత శ్రీ మావిళ్లమ్మ అమ్మ వారి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు ఈనెల మూడవ తేదీన బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి.ఈ ప్రాంత ప్రజలు నమ్మిన చరిత్ర ప్రకారం శ్రీ మావుళ్ళమ్మ తల్లి క్రీ.శ.1200లో ఉద్భవించారని చెబుతారు.అయితే శ్రీ అమ్మవారి ఆలయం గురించి 1880 చరిత్ర మాత్రమే ఆనువంశిక పెద్దల ద్వారా తెలుస్తున్న ప్రకారం భీమవరం పట్టణంలోని ప్రస్తుత మోటుపల్లి వారి వీధిలో అమ్మవారి గరగల నిల్వ కోసం నిర్మించిన భవనంలో వేపచెట్టు, రావిచ్చు చెట్టు ఉన్న ప్రాంతంలో శ్రీ మావుల్లమ్మ దర్శనమిచ్చినట్లు తెలుస్తోంది. మామిడి చెట్లు అధికంగా ఉండే ప్రాంతంలో ఆమె ప్రకాశవంతమైన మాతృమూర్తి అయినందున ఆమెకు పవిత్రమైన మామిడికాయల పేరు వచ్చిందని నమ్ముతారు. మరికొందరు చిన్న చిన్న గ్రామాలన్నీ కలిసి అమ్మను గ్రామదేవతగా, మావుళ్ల అమ్మగా, మావుళ్లమ్మగా నామకరణం వచ్చిందని పేర్కొంటారు. 1880 వైశాఖ మాసంలో భీమవరానికి చెందిన శ్రీ మారెళ్ల మాచిరాజు, గ్రంధి అప్పన్నకు అమ్మవారు కలలో తాను చూసిన ప్రాంతాన్ని చెప్పి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించారని పెద్దలు చెబుతారు. శ్రీ అమ్మవారి ఆదేశానుసారం వెతికితె శ్రీ మావుళ్ళమ్మ వారి విగ్రహం లభ్యమైంది. ఎండా వానాలు తగలకుండా విగ్రహానికి పూరిపాక పెట్టి పూజించేవారు. తర్వాత సండే బజార్ (గతంలో ఐదు లాంతరు స్తంభం) ప్రాంతంలో మాచిరాజు, అప్పన్న ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. 1910 ప్రాంతంలో కొలాన గ్రామానికి చెందిన శిల్పి తాతవోలు నాగభూషణాచార్యులు గర్భగుడిలో శ్రీ అమ్మవారి పూర్ణ విగ్రహాన్ని తయారు చేశారు. కానీ శ్రీ అమ్మవారు ప్రతిమ మాత్రం ఉగ్రరూపం దాల్చింది. దీంతో గ్రంధి నర్సన్న కుమారుడు అప్పారావు గారు విగ్రహాన్ని శాంతి స్వరూపంగా తీర్చిదిద్దారు. గర్భాలయానికి ఇరువైపులా శ్రీ అమ్మవారి ఆలయానికి కనువిందు చేసేలా కన్యలను కూడా మలిచారు. జ్యేష్ఠమాస జాతరల్లో మెంటే వెంకటస్వామి పూర్వీకులు, అల్లూరి భీమరాజు వంశస్థులు, అమ్మవారి పుట్టింటి వారు గ్రంధి అప్పన్న పూర్వీకులు మొదలైన వారికి మొదటి నుంచి ప్రాధాన్యం లభించింది. ఆ ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది. మహిమాన్విత మైన శ్రీ అమ్మవారి పట్ల ఈ ప్రాంతంలోనే కాక రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు, ప్రపంచంలోని అనేక దేశాల్లో ఉంటున్న ఈ ప్రాంతంవారు అమ్మవారిని దర్శించి వారి వారి స్థోమతుని బట్టి మొక్కులు, కానుకలు సమర్పించుకుంటారు.



శ్రీ మావూళ్లమ్మ అమ్మవారు



రామకృష్ణంరాజుని శేషవస్త్రం, అమ్మవారి ప్రసాదాలు, ఫోటోలందచేస్తున్న ఆలయ ఎ సి బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ తదితరులు

కాగా రెండవ రోజైన శుక్రవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రులలో భాగంగా నర్సాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉండి శాసన సభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు శ్రీ మావూళ్లమ్మ వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించగా, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం మరియు ప్రసాదాలు ఫోటో అందచేశారు.

ప్రతి నిత్యం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయ సహాయ కమీషనర్ బుద్ధ మహాలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేందుకు తరలి వస్తున్నారు.




## చీమలాపల్లిలో వీఎంఆర్‌డీఏ చే నూతనముగా నిర్మించ బడుతున్న రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన వీఎంఆర్‌డీఏ కమీషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఈ రోజు వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఐఏఎస్., వేపగుంట దరి చీమలాపల్లిలో వీఎంఆర్‌డీఏ చే నూతనముగా నిర్మించ బడుతున్న రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని పరిశీలించి మార్పులు చేర్పులు సూచించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పెదగంట్యాడ ఓపెన్ ఆడిటోరియం, కె.ఎల్.రావ్ నగర్, కుర్మాన్నపాలెం, ఆగనంపూడి వద్ద సంస్థకు చెందిన భూములను పరిశీలించేరు. అనంతరం అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తితో కలిసి మాడుగులలో అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్ సింగ్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకున్న రాత, అజరామరం నాటికలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి మహోత్సవాలలో భాగంగా కర్రీ రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక మహోత్సవాలలో మొదటి రోజు ప్రదర్శించబడిన వెలగలేరు, వెలగలేరు థియేటర్స్ వారిచే ప్రదర్శించబడిన నాటిక రాత మరియు హైదరాబాద్ కళా వర్షిని వారిచే ప్రదర్శించబడిన అజరామరం నాటికలు ప్రేక్షకులను ఆద్యంతం అలరించాయి. రాతకథాంశం మనిషి కష్టం కలిగితే నా రాతింతే నా రాత బాగోలేదు అంటూ ఉంటాడు గాలికి వదిలేస్తాడు కానీ పొందాల్సినవి మంచిగా పొందుతాడు తాను తిరిగి ఇవ్వాల్సిన విష.యంలో మాత్రం బాధ్యతారాహిత్యంగా ఉంటాడు అది ఎదుటి మనిషి విషయంలోనైనా ప్రకృతి విషయంలోనైనా ఇలాంటి మనిషి నైజం వల్ల ప్రస్తుత సమాజంలో ఏం జరుగుతుంది సమాజం ఎటు పోతుంది మనిషి జీవనం ఎలా సాగుతోంది అనర్థాలకు కారణం ఎవరు ఇది ఎవరు రాసిన రాత అన్న అంశంపై సాగుతుంది. ఇందులో పాత్రలు పాత్రధారులు స్వప్నిక సురభి వ్యాగ్దేవి గోవర్ధన్ శ్రీనివాసరావు పోలుదసు కిరణ్ సురభి రాఘవ అజయ్ పవన్ కళ్యాణ్ బ్రహ్మ కొండలరావు తమ పాత్రలకు న్యాయం చేశారు. ప్లాస్టిక్ ఫ్యాక్టరీ వలన వచ్చే అనర్థాలను అరికట్టాలని నాటిక సాగుతుంది. ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఎదిరించి గోవర్ధన భార్య ప్రాణాలు కోల్పోతుంది. ఆ వ్యవస్థపై తిరుగుబాటు చేయలేని గోవర్ధన్ సతమతమవుతుంటారు. పెళ్లి మరణం కారణం తెలుసుకున్న స్వప్నిక తన క్రీడా ప్రతిభతో జాతీయస్థాయిలో నెంబర్ వన్ గా నిలిచి ప్లాస్టిక్ ఫ్యాక్టరీ వల్ల గ్రామానికి జరుగుతున్న నష్టాన్ని వివరించి ఫ్యాక్టరీ ఎక్కడనుండి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరిక శ్వాస విడిస్తోంది. ఆమె అంతిమంగా చెప్పిన ఆవేదనను ప్రభుత్వం గుర్తించి అటువంటి ఫ్యాక్టరీలను తొలగించాలని నిర్ణయిస్తుంది. పతాక సన్నివేశంలో స్వప్నిక పాత్రధారి సురభి వాగ్దేవి నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. సందేశాత్మకంగా నడిచిన నాటిక రచన దర్శకత్వం శ్రీనివాసరావు పోలు దాసు. రెండవ నాటిక అజరామరం ఇతివృత్తం లోకి వెళితే సృష్టిలో ప్రాణికోటి ఉద్భవించిన మరుక్షణం ప్రేమ త్యాగం ప్రాణకోటి తమ జీవన ప్రయాణంలో గాడితప్పిన ప్రేమా త్యాగం మాత్రం తమ విద్యలను సక్రమంగా నిర్వర్తించడం జరుగుతూనే ఉంది ఎక్కడైతే పవిత్రమైన ప్రేమ ఉంటుందో అక్కడ త్యాగం త్యాగం చేస్తూనే ఉంటుంది ఆ సృష్టికర్త అనంతపురానుకోటికి అందించిన వరాలే ప్రేమ త్యాగం. ఈ అంశాలపై అల్లిన కథ, దేవదాసి నేపథ్యంలో సాగిన నాటిక ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథాంశంలోకి వెళితే. అజరామం నాటిక జమీందారీ వ్యవస్థను చెందిన కీర్తి శేకర వర్మ ఉన్నత చదువులు చదివి ప్రజలకు ఉపయోగపడే ఉద్యోగం చేస్తుంటాడు. ఒక గుడిలో దేవదాసి కూతురు ప్రియమణికి కన్నెరికం చేయాలనే సంఘటనను ఎదిరించి తన సంరక్షణలో ఉంచుతాడు. అనంతరంసౌదామనితో వివాహం జరుగుతుంది. వీరి కుమార్తె పెళ్లి విషయంలో ప్రియమణి కారణంగా తన ప్రేమ వివాహం ఆగిపోతుందనీ తల్లికి చెప్తుంది. సౌదామని ప్రియమణిని తమకు దూరంగా వెళ్లమని కోరుతుంది. శాశ్వతంగా దూరంగా వెళ్ళిపోతానని చెప్పి ప్రియమణి ప్రాణత్యాగం చేస్తుంది అది తట్టుకోలేక కీర్తిశేఖర్ వర్మ కూడా ప్రాణాలు విడుస్తారు. తన కూతురు ప్రియమణికి పుట్టిన బిడ్డగా పతాక సన్నివేశంలో సౌదామని తెలుసుకొని ప్రియమణి పట్ల తన ప్రవర్తనకు పశ్చాతాపం చెందుతుంది. కీర్తి శేఖర్ వర్మ ప్రియమణి పవిత్ర ప్రేమను గుర్తించిన సౌదామని తన శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేస్తుంది. సౌదామిని పాత్రలో డాక్టర్ శ్రీజ సాదినేని, ప్రియమణి పాత్రలో కే సరిత మధ్య జరిగిన సంఘటనలు, పతాక సన్నివేశంలో ప్రియమణి పాత్ర దారి సరిత నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. నాటికలో పలు సన్నివేశాలు హృద్యమంగా సాగాయి.ఎం సోమయ్య చౌదరి, డి ఫణీంద్ర, ,శశిధర్, ఇందిర పాత్రోచితంగా నటించి ప్రేక్షకులను అలరించారు. నాటికకు రచనా దర్శకత్వం జె ట్టి హరిబాబు రసరంజని టీం నిర్వహణలో నాటిక ప్రదర్శించబడింది. నాటికకు సురభి నాగరాజు సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ట్రాన్స్ ఫార్మర్స్ " ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రామలక్ష్మి అపార్ట్మెంట్ శివాజీ పాలెం రోడ్ లో ఏర్పాటు చేసిన " ట్రాన్స్ ఫార్మర్స్ " ఫిట్నెస్ జిమ్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఆరోగ్యమే అన్నిటికీ మూలం అని అన్నారు. అనంతరం కాసేపు ఉత్సాహంగా జిమ్ చేశారు. కార్యక్రమంలో 32 వార్డ్ కార్పొరేటర్ నాగరాజు, పెద్దలు జగదీష్, సురేష్ నిర్వహకులు పాల్గొన్నారు.

విన్నర్ ఆఫ్ గ్లామొన్ ఎంఆర్ఎస్ ఇండియా 2024 పోటీలలో విజయం సాధించి, విశాఖ ఖ్యాతిని ఇనుమడింప జేసిన హేమలతా రెడ్డి గారికి విశాఖ పబ్లిక్ లైబ్రరీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని , ప్రసంగించారు. మలేసియా లో 300 మంది పోటీదారులలో విజేత గా నిలిచిన ఎంఆర్ఎస్ హేమలత రెడ్డిని అభినందించి, శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో పెద్దలు కృష్ణ ప్రసాద్, నాగరాజు, ఆర్.జె వీరు మామ పాల్గొన్నారు.

## డైట్ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2024 వరకు "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక అనకాపల్లి పట్టణంలో ఉన్న డాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంట రావు పాల్గొన్నారు.రత్నాకర్ మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది మహాత్మా గాంధీ సిద్ధాంతాల్లో కీలకమైనదని, అది వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు సమాజ పరిశుభ్రతకూ సంబంధించినది అని తెలిపారు. గాంధీజీ "స్వచ్ఛ భారత్" కలను నెరవేర్చడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రాబోయే తరాల వారికి పరిశుభ్రతపై స్ఫూర్తిదాయకంగా మారాలని, సమాజంలో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. డాక్టర్ ఆర్. వైకుంట రావు మాట్లాడుతూ, స్వచ్ఛత కేవలం వ్యక్తిగత శ్రేయస్సుకు సంబంధించేది మాత్రమే కాకుండా, సామాజిక ఆరోగ్యానికి కూడా ఎంతో ముఖ్యం అని తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం వల్ల పర్యావరణం పరిశుభ్రంగా ఉండి, సమాజ ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 120 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. వీరు కళాశాల పరిసరాల్లో, అనకాపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వ్యర్థాలను సేకరించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. కళాశాల ప్రాంగణం, రహదారులు, సమీపంలోని ప్రాంతాలు మరియు విద్యార్థుల వసతిగృహాలు సహా అనేక ప్రాంతాల్లో సుమారు రెండు వారాలపాటు శుభ్రతా కార్య క్రమాలు నిర్వహించబడ్డాయి.కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కె. మోహన్ రావు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపారు. వాలంటీర్లు శ్రద్ధగా శుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొని తమ సమాజం పట్ల ఉన్న బాధ్యతను చూపించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, సమాజంలో శుభ్రతకు పునాది వేయడంలో తమ వంతు పాత్రను విజయవంతంగా పోషించారుఈ కార్యక్రమం ద్వారా కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా మారడమే కాకుండా, స్థానికులలో శుభ్రతపై అవగాహన పెరిగింది. "స్వచ్ఛతా హీ సేవా" వంటి కార్యక్రమాలు మన సమాజానికి ఎంత అవసరమో, అవి ఎలా సజీవంగా ఉండాలని ప్రతి ఒక్కరికీ సందేశం ఇచ్చాయి.

## బెస్ట్ సోషల్ వాలంటీర్ అప్పలరాజు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జీవి రమణ కుమార్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీస్ వాలంటరీగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ కొణతాల అప్పలరాజుని ఎంపిక చేయడం జరిగింది, కలెక్టర్ చేతులు మీద ఆయనకు బెస్ట్ వాలంటరీ సర్టిఫికెట్ అందజేశారు. ఇలాంటి మరెన్నో సేవలు అందించాలని ఇటువంటి సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు జరిగేటట్లుగా చూడాలని, ఇటువంటి మంచి కార్యక్రమాలకు తమ తరుపు నుండి మరియు ప్రభుత్వం తరపునుంచి, మంచి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు, జిల్లా వైద్యాధికారి జీ.వి. రమణ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికా ఆలయంలో ఘనంగా చండీ హెూమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు భాగంగా శుక్రవారం రెండవ రోజు అమ్మవారికి మాతృ త్రయోరాదన, చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. రెండో రోజు ఉచిత భోజనం విరాళ దాతలు ఆరెపు కామేశ్వరరావు లలిత సాయినాథ్ లక్ష్మీ దీప్తి దంపతులు సహకారంతో భక్తులకు ప్రసాదం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ సుజాత, శ్రీ గౌరీ వ్యాయామశాల అధ్యక్షులు దాడి జైవీర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు సందర్భంగా స్వర్ణ కవచ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు





